భావి శాస్త్రవేత్తలకు బాసట

కరెన్సీనగర్, కంచికచర్ల – న్యూస్‌టుడే

త్వరలో జాతీయ సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి ప్రదర్శన

గత ఏడాది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పాఠశాల స్థాయి నుంచే ఉన్నత ఆలోచనలతో పెరిగే చిన్నారులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా ప్రోత్సాహక పోటీలు నిర్వహిస్తున్నాయి. సమాజంలో సమస్యలపై శాస్త్రీయ పరిశోధనలు చేపట్టేలా జాతీయ సైన్స్ కాంగ్రెస్ ఏటా అక్టోబరులో పోటీలు నిర్వహిస్తోంది. విద్యార్థులతో సమూనాలు తయారు చేయించి ప్రదర్శించేలా ప్రోత్సహిస్తోంది. ఈ నెలాఖరులో విద్యార్థులు ప్రాజెక్టుల రూపకల్పన చేసి ప్రదర్శించేలా జిల్లా స్థాయి సైన్స్ కాంగ్రెస్ అడుగులు వేస్తోంది.

సూచనలు కొన్ని

- ★ గైడ్ టీచర్ ఆధ్వర్యంలో బాల శాస్త్రవేత్త ఒక థీమ్ ఎంచుకొని ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలి.
- ★ ప్రాజెక్టును నెల వ్యవధిలో తయారు చేయాలి
- ★ ప్రాజెక్టు రిపోర్టు, లాగ్ బుక్, 4 ఛార్టులు తప్పని సరిగా ప్రదర్శనలో ఉంచాలి
- ★ ప్రాజెక్టు నిడివి 6 నిమిషాలు, వైవా రెండు నిమిషాలు ఉండాలి
- ★ ప్రతి పాఠశాల నుంచి కనీసం ఒక ప్రాజెక్టు తప్పనిసరిగా ఉండాలి. తరువాత ఎన్నయినా రావచ్చు.

ఎంపిక ఇలా...

అప్‌కాస్ట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్త సహకారంతో అక్టోబరు ఆఖరి వారంలో ఆంధ్రా లయోల కళాశాలలో జిల్లా స్థాయి ప్రాజెక్టుల ప్రదర్శన జరగనుంది. ఎన్టీఆర్ జిల్లాలోని ప్రాథమికోన్నత, ఉన్నత ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల పరిధిలో చదువుతున్న 6 నుంచి 10వ తరగతుల విద్యార్థులు పోటీలో పాల్గొనవచ్చు. జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన వాటిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతారు. అక్కడ జూనియర్, సీనియర్ కేటగిరీల నుంచి ఎంపిక చేసి జాతీయ స్థాయికి పంపుతారు. ఎంపికైన వారికి నగదు ప్రోత్సాహకంతో పాటు పేటెంట్ హక్కులు కల్పిస్తారు.

ప్రాజెక్టు చేయాల్సిన అంశాలు

2023-24 విద్యా సంవత్సరానికి శాస్త్ర విజ్ఞాన రంగాల్లో పరిశోధనలు, సృజనాత్మకతను ప్రోత్సహించేలా పోటీలు జరగనున్నాయి. పర్యావరణ వ్యవస్థ, ఆరోగ్య పోషణ, ఆరోగ్యం కోసం సామాజిక, సాంస్కృతిక పద్ధతులు, ఆరోగ్య కోసం సాంకేతిక ఆవిష్కరణలు తదితర అంశాల్లోనే ప్రాజెక్టులు తయారు చేయాల్సి ఉంటుంది. ఒకరు/ఇద్దరు విద్యార్థులు గైడ్ టీచర్ సాయంతో ప్రాజెక్టు ఎంచుకోవాలి. సర్వే, పరిశీలనలు, ప్రశ్నావళి, కేస్ స్టడీస్ ఆధారంగా ప్రాజెక్టులు చేపట్టి నివేదిక తయారు చేయాల్సి ఉంటుంది.

విద్యార్థులను సన్నద్ధం చేయండి

– సి.వి.రేణుక, ఎన్టీఆర్ జిల్లా విద్యా శాఖాధికారిణి

ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులంతా బాలల సైన్స్ కాంగ్రెస్‌కు విద్యార్థులను సన్నద్ధం చేయాలి. ప్రతి పాఠశాల నుంచి సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో పాల్గొనేలా చూడాలి. సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలి. జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి.

ఆలోచనలు రేకెత్తించేలా పరిశోధనలు

– మైనం హుస్సేన్, జిల్లా సైన్స్ అధికారి

విద్యార్థులు రూపొందించే పరిశోధనలు ఆలోచనలు రేకెత్తించేలా ఉండాలి. ప్రజా సమస్యలు, పరిష్కార మార్గాలే ప్రధానంగా ప్రాజెక్టులు రూపొందించాలి. ఆ దిశగా విద్యార్థులను సమాయత్తం చేయాలి. ఐదేళ్లలో 14 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి పోటీలకు, ఒకటి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లగా ఎ++ గ్రేడ్ లభించింది.

సీపీఎం మహాధర్నా భగ్నం

గుణదల పైవంతెన నిర్మాణంపై పాలకుల మొద్దు నిద్ర

విజయవాడ (మధురానగర్), న్యూస్‌టుడే : గుణదల పైవంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన 5,360 రోజులు పూర్తయ్యాయని.. మూడు ప్రభుత్వాలు, అయిదుగురు ముఖ్యమంత్రులు మారినా ఇప్పటికీ నిర్మాణం పూర్తి కాలేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సి.హెచ్.బాబూరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పైవంతెన నిర్మాణం చేయాలని కోరుతూ గురువారం గుణదల మూడు వంతెనల వద్ద చేపట్టిన సీపీఎం మహాధర్నాను పోలీసులు భగ్నం చేశారు. మహాధర్నాకు బయలుదేరిన బాబూరావును ఎర్రకట్టపై పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి, పటమట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. పాలకులు మొద్దు నిద్రలో ఉన్నారని దుయ్యబట్టారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత తట్టెడు మట్టి కూడా వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎర్రకట్టపై బాబూరావును అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సింది పోయి.. స్థానిక ప్రజల పోరాటానికి మద్దతు ఇచ్చేందుకు వెళుతున్న నాయకులను అరెస్టు చేయటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి నిర్భందం ద్వారా ప్రజల గొంతు నొక్కుతోందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్పందించి పైవంతెన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహిస్తే.. ప్రజల తరపున కలిసి వచ్చే సంఘాలతో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా, బాబూరావు అరెస్టు నేపథ్యంలో స్థానిక నాయకులు, ప్రజలు.. గుణదల వంతెన వద్ద ధర్నాకు సిద్ధమయ్యారు. సంఘీభావం తెలియజేసేందుకు వచ్చిన ప్రజలను పోలీసులు అడ్డుకున్నారు. వారిని భయభ్రాంతులకు గురిచేశారు. ధర్నాను భగ్నం చేసి నాయకులను అరెస్టు చేశారు. వీరిని గుణదల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో సీపీఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు టి.ప్రవీణ్, పి.కృష్ణమూర్తి, ఎస్.కె.షకీలా, ఎస్.కె.ఆషా, కె.కృష్ణ, మురారీ తదితరులు ఉన్నారు.

క్లినికల్ సీట్లన్నీ భర్తీ

ముగిసిన పీజీ మెడికల్ ప్రవేశాలు

ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: 2023-24 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో అందుబాటులో ఉన్న పీజీ మెడికల్ క్లినికల్ సీట్లన్నీ భర్తీ అయ్యాయి. ఇన్‌సర్వీస్ విభాగంలో 553 సీట్లకు మొదటి విడతలో 246, రెండో విడతలో 334 సీట్లకు 289, మూడో విడతలో 131 సీట్లకు 65 భర్తీ కాగా.. మిగిలిన సీట్లను నాన్ సర్వీస్ కేటగిరీ కౌన్సెలింగ్‌కు బదలాయించారు. అలాగే నాన్ సర్వీస్ విభాగంలో 1085 సీట్లకు మొదటి విడతలో 999, రెండో విడతలో 616 సీట్లకు 530, మాప్ అప్ రౌండులో 225 సీట్లకు 102, స్ట్రే వేకెన్సీ విభాగంలో 147 సీట్లకు 24 భర్తీ అయినట్లు విశ్వవిద్యాలయం ప్రకటించింది. మిగిలిన 123 సీట్లు ప్రాధాన్యం లేని నాన్ క్లినికల్ విభాగాలవని తెలిపింది. మేనేజ్‌మెంట్ కోటాకు సంబంధించి మొదటి కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉన్న 770 సీట్లకు 536, రెండో విడత కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉన్న 542 సీట్లకు 441, మాప్ అప్ రౌండులో 172 సీట్లకు 65, స్ట్రే వేకెన్సీ కౌన్సెలింగ్‌లో 128 సీట్లకు 32 భర్తీ కాగా.. ఇంకా 96 సీట్లు ఈ విద్యా సంవత్సరానికి మిగిలిపోయాయి. ఇప్పటికే విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. నకిలీ అనుమతుల కారణంగా ప్రక్రియ ఆలస్యమైందని అధికారులు వివరించారు.

ముందస్తు మామిడికి గిరాకీ

మైలవరం: ముందస్తు మామిడికి గిరాకీ పెరిగింది. రసాలు, తోతాపురి రకం కాయల దిగుబడులు స్వల్పంగా ప్రారంభమవగా, ధరలు రైతులకు లాభసాటిగా ఉన్నాయి. నూజివీడు ప్రాంతానికి చెందిన పలువురు రైతులు తోటల నుంచి మండలంలోని చంద్రగూడెం మార్కెట్‌కు తీసుకొచ్చారు. పెద్ద రసాలు కిలో రూ.140, తోతాపురి కిలోకు రూ.90లు ధర లభించినట్లు మార్కెట్ నిర్వాహకుడు ఆంజనేయులు గురువారం తెలిపారు. తోతాపురి రకం 3 టన్నులు, పెద్దరసాలు 750 కిలోల వరకు మార్కెట్‌కు వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

చంద్రగూడెం మార్కెట్‌లో మామిడి కాయలు

ఎస్ఎస్ఏ పీఓగా ఝాన్సీలక్ష్మి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా ఎస్ఎస్ఏ పీఓగా కె.ఝాన్సీలక్ష్మి నియమితులయ్యారు.తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో భాగంగా ఆమెను జిల్లాకు కేటాయించారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు ఇచ్చారు.

'కౌలు రైతులపై రాష్ట్రానిది సవతి ప్రేమ'

విజయవాడ(విద్యాధరపురం): కౌలు రైతులకు పంట రుణాల మంజూరులో సవతి తల్లి ప్రేమ మానుకోవాలని రాష్ట్ర కౌలు రైతుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ, హరిబాబు పేర్కొన్నారు. రాష్ట్ర కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ పాతబస్తీలోని స్టేట్ లీడ్(యూనియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయం) బ్యాంక్ ఎదుట పంట రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సంఘ ప్రతినిధులు గురువారం ధర్నా చేశారు. అనంతరం సంఘ ప్రతినిధులు లీడ్ బ్యాంక్ కన్వీనర్ రవీంద్ర బాబుకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతులే ఎక్కువగా పంటలు పండిస్తున్నారని, సి.సి.ఆర్. కార్డు వచ్చిన కౌలు రైతులకు పంటరుణాలు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా జిల్లా మొవ్వ మండలం అవిరిహుడిలో 68 సి.సి.ఆర్. కార్డులు ఇస్తే కేవలం ఐదుగురికి, గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం పెనుమూలిలో 225 మందికి కార్డులు ఇస్తే ఐదుగురికి మాత్రమే బ్యాంకులు రుణాలిచ్చాయన్నారు. కృష్ణాజిల్లా తోట్లవల్లూరులో దేవాదాయ శాఖ అధికారులు సాగు ధ్రువీకరణ పత్రాలు, రెవెన్యూ అధికారులు కార్డులు ఇస్తే బ్యాంకు అధికారులు రుణాలు మంజూరుకు పది రకాల సర్టిఫికెట్లు కావాలని కోరడం దుర్మార్గం అని విమర్శించారు. స్టేట్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ రవీంద్ర బాబు మాట్లాడుతూ విధాన పరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉన్నందున ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని సంఘ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దళాల సుబ్బారావు, కౌలు రైతుల సంఘం ఉపాధ్యక్షుడు మిరియం వెంకటేశ్వర్లు నాయకులు రంగారావు, నాగమమల్లేశ్వరరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

రవీంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న రాధాకృష్ణ, హరిబాబు

ధాన్యం కొనుగోలు సమస్యలు పరిష్కరించాలి

విజయవాడ(అలంకార్‌కూడలి), న్యూస్‌టుడే : రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డిలు గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని, గోనె సంచులు, రవాణా వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఖరీఫ్‌లో సుమారు 15 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారని, సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతోందని చెప్పారు. కానీ ప్రభుత్వం 37 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారని.., ఇది రైతులను దగా చేయడమేనని పేర్కొన్నారు. పంటను పూర్తిగా కొనుగోలు చేయకుండా.. లక్ష్యం కుదించడం అన్యాయమన్నారు. రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లిక్కర్ కుంభకోణంపై సీబీఐ విచారణకు డిమాండ్

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కనుసన్నల్లోనే మద్యం మాఫియా రాజ్యమేలుతోందని, లిక్కర్ కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాలని జైభీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. దశలవారీగా రాష్ట్రంలో మద్య నిషేధం విధిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి.. మాటతప్పారని విమర్శించారు. గురువారం విజయవాడలోని ఆ పార్టీ కార్యాలయంలో శ్రావణ్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో మద్యం మాఫియా.. ప్రజాధనాన్ని దోచుకుంటోందన్నారు. మద్యం అమ్మకాలపై ఎందుకు డిజిటల్ పేమెంట్స్ చేయడం లేదని ప్రశ్నించారు. స్కామ్ బయటపడుతుందనే డిజిటల్ పేమెంట్స్ చేయడం లేదని ఆరోపించారు. మద్యం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.30వేల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టిందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలు చాలా తక్కువని పేర్కొన్నారు. తన అంచనా ప్రకారం.. అంతకు రెట్టింపు ఉంటుందని చెప్పారు. ఈ డబ్బంతా వైకాపా నాయకుల జేబుల్లోకి వెళ్లిందన్నారు. జగన్ మద్యం అక్రమ సంపాదనలో.. భాజపాకి కూటా పార్టీకి ఒక్క సీటు కూడా రాదని, అక్కడ జరిగే ఎన్నికల్లో భాజపా, జనసేన పార్టీలకు ఎవరూ ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. దళిత జాతికి తీవ్ర అన్యాయం చేసిన వైకాపా ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో సమాధి కడతామని ఆయన హెచ్చరించారు. బస్సు యాత్ర చేయడానికి వైకాపా మంత్రులు సిగ్గుపడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో ఒక్క వైకాపా అభ్యర్థిని కూడా గెలవనివ్వమని శ్రావణ్‌కుమార్ స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు కృషి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: అందరూ సమష్టిగా కృషి చేస్తే విద్యా వ్యవస్థలో పెనుమార్పులు సృష్టించవచ్చని రాష్ట్ర సమగ్ర శిక్ష పథ సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు, నైపుణ్యాలు మెరుగు పర్చవచ్చన్నారు. ఆంధ్రా లయోలా కళాశాల సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ సెంటర్‌లో సమగ్ర శిక్ష, సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇన్ పబ్లిక్ సిస్టమ్స్(సిఫ్స్), సేవ్ ది చిల్డ్రన్, యునిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగే రెసిడెన్షియల్ శిక్షణ తరగతులను గురువారం ఆయన ప్రారంభించారు. కడప, అనంతపురం, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి 120 మంది రిసోర్సుపర్సన్లు హాజరయ్యారు. సమగ్ర శిక్ష సహాయ సంచాలకులు కె.వి.శ్రీనివాసులరెడ్డి, శామో జేడీ బి.విజయ భాస్కర్, సిఫ్స్ డైరెక్టర్ వల్లి మాణిక్యం, మేనేజర్ ఉపేందర్‌రెడ్డి, సేవ్ ది చిల్డ్రన్ ప్రతినిధి మల్లాడి నగేష్, యునిసెఫ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ఐకి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -117 రిటైల్ ధర 139 చికెన్ విత్ స్కిన్ - 202, చికెన్ స్కిన్‌లెస్ - 229.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 238 చికెన్ స్కిన్‌లెస్ - 248.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 581 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.87/-.

వైతుల దయనీయ పరిస్థితిపై గొంతెత్తుదాం

కొండపల్లి, న్యూస్‌టుడే: రానున్న ఎన్నికలకు తెదేపా, జనసేన ఉమ్మడిగా సిద్ధమవడం, కార్యకర్తలందరూ ముందుకు రావడం చారిత్రాత్మకమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. కొండపల్లిలో గురువారం పురపాలిక, ఇబ్రహీంపట్నం మండల తెదేపా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. హాజరైన ఉమా మాట్లాడుతూ లోకేశ్, పవన్‌లు ఎన్నికల విషయమై స్పష్టంగా ఉన్నారన్నారు. జిల్లాల విస్తృత స్థాయి సమావేశాల తర్వాత పైస్థాయిలో చర్చ ఉంటుందన్నారు. నియోజకవర్గంలో నీళ్ల లేక రైతులు విలవిల్లాడుతున్న వైనంపై గొంతెత్తి చాటాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కర్షకులను ఆదుకునే విషయంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మంత్రి జోగి రమేష్‌లు చేష్టలుడిగి కూర్చున్నారని మండిపడ్డారు. పట్టిసీమ కట్టిన వారు జైలులో ఉంటే, దాని పంపులు పీకుతామన్న వాళ్లు ముఖ్యమంత్రులైన దౌర్భాగ్య పరిస్థితి మనం చూస్తున్నామన్నారు. పార్టీ మండల, పురపాలిక సెక్షన్ ఇన్‌ఛార్జీలు బాధ్యత తీసుకొని 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమ కరపత్రాలను ఇంటింటా ప్రజలకు పంచాలని సూచించారు. ప్రభుత్వానికి కాపలాగా మారిన పోలీసులు కేసులు పెడతామని భయపెట్టినా వెనుకడుగు వేయవద్దని కోరారు. రానున్న ఎన్నికల్లో అధికారం చేపట్టే వరకు అలుపెరుగని సైనికుల్లా ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన ప్రతిజ్ఞ చేశారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి దేవినేని ఉమా

'వైకాపాలో బీసీలకు అన్యాయం'

గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే : బీసీల ఆత్మగౌరవం దెబ్బతినేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఏఐసీసీ సభ్యుడు కొలనుకొండ శివాజీ ధ్వజమెత్తారు. వైకాపాలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గురువారం గాంధీనగర్‌లోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభాలో సగభాగం ఉన్న బీసీలు.. అన్ని విధాలా వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను లూప్‌లైన్ పోస్టులో ఉంచి, ప్రాధాన్యం ఉన్న పోస్టులన్నీ ఒకే వర్గానికి కట్టబెట్టారని ఆరోపించారు. వైకాపా చేపట్టింది సామాజిక న్యాయ బస్సు యాత్ర కాదని.. సామాజిక అన్యాయ బస్సు యాత్ర అని ఎద్దేవా చేశారు. వైకాపా, తెదేపా, జనసేన పార్టీలు భాజపాకి తొత్తుగా మారాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గణనీయ సీట్లు సాధిస్తుందని జోస్యం చెప్పారు.

కంకిపాడు నుంచి 247వి సర్వీసు ప్రారంభం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: కంకిపాడు నుంచి ఎయిమ్స్ మీదుగా మంగళగిరి ఎన్ఆర్ఐ వైద్యశాలకు 247వి బస్సు సర్వీసు ప్రారంభించినట్లు ఉయ్యూరు డిపో మేనేజరు కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ తెలిపారు. ఈ సర్వీసు కంకిపాడు నుంచి ఉదయం 5.25, 6.40, 8.25, 11.25లకు, మధ్యాహ్నం 12.40, 2.50, సాయంత్రం 4.05, 5.50, 7.05 గంటలకు బయలుదేరుతుందని చెప్పారు. ఎన్ఆర్ఐ నుంచి ఉదయం 6.55, 8.10,9.55, 11.10, మధ్యాహ్నం 1.20, 2.35, సాయంత్రం 4.20, 5.35, 7.30, 8.45 గంటలకు బయలు దేరుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

గాజాలో శాంతి నెలకొల్పాలి : సీపీఐ

విజయవాడ(అలంకార్‌కూడలి) : పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని, గాజాలో శాంతి నెలకొల్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. గురువారం విజయవాడలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లోని పట్టణాలపై హమాస్ మెరుపుదాడులు చేసిందన్నారు. అడ్డం వచ్చిన వారిని హతమార్చి.. అనేక మందిని బందీలుగా చేసి.. భీతావహ వాతావరణం సృష్టించిందన్నారు. అమెరికా వత్తాసుతో.. పాలస్తీనా గాజా ప్రాంతాల్లో ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోందన్నారు. ఈ హింసాత్మక ఘటనలతో నాలుగు వేల మంది ప్రాణాలను బలిగొందన్నారు. పాలస్తీనాలో 2808 మంది మరణించగా, ఇందులో 700మంది పిల్లలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్‌లో 1180మంది మరణించారని గుర్తు చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు ఆపేలా ఐరాస చొరవ చూపాలని, గాజాలో శాంతి నెలకొల్పేందుకు కృషి చేయాలని రామకృష్ణ కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జి.వి.వి.సత్యనారాయణమూర్తి, జి.ఓబులేసు, పి.హరనాథ్‌రెడ్డి, జి.ఈశ్వరయ్య, పి.రామచంద్రయ్య, కె.వి.వి.ప్రసాద్, జంగాల అజయ్‌కుమార్, డేగా ప్రభాకర్, అక్కినేని వనజ తదితరులు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎం కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
మాయాబజార్	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
మ్యూజికల్ నైట్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297, 6281228806

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 91699 22299.

EDUCATION

DISTANCE EDUCATION

శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ISO సర్టిఫైడ్ పాస్ గ్యారంటీ APOSS ద్వారా 10th, ఇంటర్, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A, M.Com, M.Sc ✆ 99493 08940.

MARRIAGE SERVICES

SC 50 సంఐల ఏ బాదరబందీ లేని ద్వితీయ వివాహ వరుడికి వధువు కావలెను. కుల, కట్నం ప్రసక్తిలేదు. సంప్రదించండి. ✆ 83413 15869.

REAL ESTATE

FLAT FOR SALE

నందిగామ రైతుపేట సెంటర్ LP థియేటర్ ప్రక్కన NH-65 నేషనల్ హైవే ఫేసింగ్‌తో విష్ణిష్ ప్లాజా నందు 2 BHK ఫ్లాట్స్ & కమర్షియల్ షాప్స్ అమ్మకం. ✆ 73829 81107.

PLOT FOR SALE

22 సెంట్లు 6.50 లక్షలకే (దసరా ఆఫర్) ప్రకాశం జిల్లా ముండ్లమూరు దగ్గరలో 4 సంఐ వయస్సు గల ఎర్రచందనం మొక్కలతో హ్రస్వ డెవలప్‌మెంట్స్‌తో స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 79010 92222.

విజయవాడ హైవే హైదరాబాద్‌కు అతి దగ్గరలో HMDA & TS RERA అప్రూవ్డ్ G Square Epitone ప్రక్కన, 40 ఎకరాల మెగా వెంచర్ విల్లా ఓపెన్ ప్లాట్స్ ఆఐ డెఐ స్పాట్ రిజి. Ph: 9989032598.

TO LET

కృష్ణలంక SBIరోడ్, గుండుకోటయ్యవీధిలో పూర్తి ఫర్నిచర్‌తో A/C రూములు, ఫ్యామిలీ పోర్షన్లు, ఆఫీసులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారులకు, ఫ్యామిలీస్‌కు నెలవారీ అద్దె కొరకు. ✆ 83099 04493

JOBS

ప్రముఖ బ్యాంకు లోన్స్ వసూలు చేయుటకు (M) కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. & (MS) ఆఫీస్‌లో అనుభవం కలిగిన (F) టెలికాలర్స్ కావలెను. శాలరీ 15000 & ఇన్సెంటివ్. 98855 96666.

విజయవాడలో గల మా ఆఫీస్‌లో డాక్యుమెంటేషన్ వర్క్ చేయుటకు ఫిమేల్ స్టాఫ్ కావలెను. Cont: 70956 56039 (HR Manager), జీతం: 12,000/-. Q: Inter & Above. Age: 18 to 32.

Wanted Male Academic Principals. Qualification Any Degree/ P.G., Age Limit: 25 to 45 Years (Must be Married). Experienced Persons Preferable. Salary upto: 35,000/- and Male and Female Telecallers. Qualification Any Inter/ Degree. Age Limit 21 to 45 Years. Salary: 9,000/- to 10,000/- and Male Marketing Executives. Qualification Any Inter/ Degree, Age Limit: 20 to 45 Years. Salary upto: 12000/-. Place of Work Master Minds College, Vijayawada, Contact: 92484 45612. 89781 80832.

Wanted Exp. Computer Operator for a reputed Company in Vijayawada. Qlf: Any Degree with good Computer skills